నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 01, ఏప్రిల్ 2024 పేజీలు - 8

# వేసవిలో ఈతతో జాగ్రత్త

## పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో

వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో చిన్న పిల్లలు, యువకులు ఈత సరదా కోసం వెళ్లి ఈత రాకపోవడంతో ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, బావులు, చెరువులు, కాల్వల వద్ద ఈత చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న తరుణంలో పాఠశాలలు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో యువకులు, పిల్లలు, స్నేహితులతో కలిసి ఈత సరదా కోసం బావుల వద్ద, కాలువల్లో, చెరువుల్లో ఈతకు పోతుంటారు. ఈత రాని వారు బావిలోకి, చెరువులోకి దిగి ప్రమాదాల బారిన పడిగ సంఘటనలు ప్రతి సంవత్సరం కొన్ని ప్రాంతాలలో చోటు చేసుకుంటున్నాయి. కాబట్టి ఈత కొట్టే సమయంలో అందరూ జాగ్రత్త పాటించాలన్నారు.

# పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన మాజీ సీఎం



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదివారం రైతుల ఇబ్బందులను తెలుసుకునేటందుకై క్షేత్రస్థాయిలో ఎండిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా వెలుగుపల్లి గ్రామ శివారులోని 365 రహదారి ప్రక్కన ఎండిపోయిన వరి ఫలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించి పార్టీ పరంగా రైతన్నలను ఆదుకుంటామని భరోసా ఇచ్చినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ తమది రైతు ప్రభుత్వం అని మా ప్రభుత్వ కాలంలో రైతులు ఏ ఇబ్బందులు లేకుండా బ్రతికినారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మళ్లీ రైతుల కష్టాలు మొదటికి వచ్చినాయని ఆవేదనను వ్యక్తం చేసినారు. రాష్ట్రంలో లక్షల ఎకరాలలో పంటలు ఎండి రైతన్న కన్నీళ్లు పెడుతుంటే పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ చెక్కర్లు కొడుతూ రాజకీయాల్లో బిజీగా ఉన్న దుర్మార్గపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన వరి పొలాల పై క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి శ్యామ మల్లేష్, జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దీపిక యుగంధర్ రావు. మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, ఎస్ ఏ రజాక్, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సోమేష్ గౌడ్, కడారి దాసు తదితర టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ శ్రీ శక్తి భవనాలకు మోక్షం ఎప్పుడో....?

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన భవనాలు
- 25 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనం వృదాయేనా
- వాడుకలోకి తీసుకురావాలంటున్న ఉద్యోగులు
- కనీసం అసాంఘిక శక్తులు చొరబకుండ దోర్లు కల్పించాలంటున్న స్థానికులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం అవరణలో నిర్మించిన ఉపాధి హామీ, శ్రీ శక్తి భవనాలు వెలవెల బోతున్నాయని కొంత మంది ఉద్యోగులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన భవనాలు నేటికీ అసంపూర్తిగా దర్శనం ఇస్తున్నాయి. అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్నా చందగా ఈ భవనాలు మారాయి అని విమర్శలు వస్తున్నాయి. ఈ భవనాలు మొదలు పెట్టిన ముహూర్తం బాగో లేదా లేదా కావాలనే ఈ భవనాల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఉద్యోగులు అనుకుంటున్నట్లు తెలుస్తోంది. కొన్ని మండలాలలో మండల సమైక్య ఇందిర క్రాంతి పథం (వెలుగు) ఉపాధి హామీ సిబ్బంది కోసం ప్రత్యేక కార్యాలయాలు ఉండి ప్రభుత్వ కార్యాకలాపాలు సజావుగా సాగుతున్నాయి.కానీ మునుగోడులో మాత్రం మండల సమైక్య ఇందిర క్రాంతి పథం (వెలుగు)మరియు ఉపాధి హామీ సిబ్బంది ప్రత్యేక కార్యాలయాలు లేక ఉద్యోగులు ఆవేదనకు గురవుతూ ప్రతివారం జరిగే సమావేశాలకు కార్యాలయం రావడానికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరం, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల కోసం నిర్మించినారు. కార్యాలయం పైన భాగంలో సమావేశ మందిరం తప్ప, మిగతా కార్యాలయాలలో ఉపాధి హామీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు,టెక్నికల్ అసిస్టెంట్ లు రికార్డ్‌ల ఉపయోగించుకుంటున్నారు. పంచాయతిరాజ్ సిబ్బంది అందరికీ పూర్తి స్థాయిలో వెసులు బాటుగా ఉండి ప్రభుత్వ పాలన సజావుగా సాగేందుకు నిర్మించిన మండల పరిషత్ కార్యాలయం ఉపాధి హామీ సిబ్బంది ఉండడం వలన పంచాయతీ కార్యదర్శులకు కూర్చోవడానికి కూడా వీల్లు లేకుండా పోయిందని కొంతమంది పంచాయతి రాజ్ ఉద్యోగుల నుండి విమర్శలు వస్తున్నట్లు తెలుస్తుంది. ఉపాధి హామీ, వెలుగు మండల సమైక్య భవనాలు ప్రత్యేకంగా కార్యాలయాలు ఉండాలని రూ.25 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో భవనాలు నిర్మించారు. ఈ భవనాలు ఇప్పుడు రాత్రి సమయంలో కొంత మందికి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయని స్థానికులు, ఉద్యోగులు నుండి ఆరోణలు వస్తున్నాయి. అసాంఘిక శక్తులు చొరబకుండ కనీసం దోర్లు కల్పించాలని స్థానికులు వాపోతున్నారు. ఉపాధి హామీ సిబ్బందికి మిగతా 2లో

# కాలుష్యం కక్కుతున్న రైస్ మిల్లులను మూసివేయాలి

## రాఘవేంద్ర, మల్లికార్జున రైస్ మిల్లుల ముందు కాలనీవాసుల ధర్నా



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జాన పహాడ్ రోడ్డులో కాలుష్యం కక్కుతున్న రాఘవేంద్ర శ్రీ మల్లిఖార్జున రైస్ మిల్లులను తక్షణమే మూసివేయాలని మిల్లుల పక్కన ఉన్న కాలనీ వాసులు డిమాండ్ చేశారు. మిల్లుల నుండి వెలవడే దుమ్ము, ధూళి, పొగతో పాటు దుర్గంధపు వాసన ఇళ్లలోకి వస్తున్నందున భరించ లేకుండా ఉన్నామని కాలనీ వాసులు ఆదివారం రైస్ మిల్లుల ముందు ధర్నా చేశారు. రైస్ మిల్లుల నుండి వెలవడే కాలుష్యంతో రోగాలు వ చ్చి ఆస్పత్రి పాలవుతున్నామన్నారు. గతంలో ఈ రైస్ మిల్లుల నుండి దుమ్ము, ధూళి, దుర్గంధం, వస్తుందని, మిగతా 2లో

# నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఏప్రిల్ 1 నుండి 30 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30,030(ఎ) పోలీస్ యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తరోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. ఇట్టి విషయంలో అందరూ పోలీస్ వారికి సహకరించాలని సూచించారు. ఉల్లంఘించిన వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సూర్య



# రామన్నపేట ఎంపిపిగా నాగటి ఉపేందర్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ)గా నీర్నేముల సిపిఎం ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీగా బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఎంపీపీగా ఉన్న కన్నెబోయిన జ్యోతి బలరాం అనివార్య కారణాలవల్ల రాజీనామా పెట్టడంతో ఎంపీపీ పదవికి ఖాళీ ఏర్పడింది. దీంతో జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్ ఇంచార్జ్ ఎంపీపీగా నియమిస్తూ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ అధికారుల, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి తోడ్పడతానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# నవోదయలో సీటు సాధించిన అలుగునూరు విద్యార్థి శ్రీరామ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అలుగునూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థి గుండగాని శ్రీరామ్ నవోదయ ప్రవేశ పరీక్ష రాసి సీటు సంపాదించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య అన్నారు. ఆదివారం సీటు సంపాదించిన విద్యార్థి శ్రీరామ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర మహేందర్, పల్లా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# విజేందర్ కుటుంబానికి బిజెపి అనంతుల మహేష్ గౌడ్ ఆర్థిక సహాయం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మాధగోని విజేందర్ అకాల మరణంతో చనిపోవడం జరిగింది. ఇది తెలిసిన వెంటనే బిజెపి జిల్లా నాయకులు అనంతుల మహేష్ గౌడ్ అతనితో పాటు కూన రాములు, కూన వెంకటయ్య, అనంతుల విక్రమ్, కూన శ్రీకాంత్, తేరేటిపల్లి గణేష్, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి మనో ధైర్యం కల్పించి నేనున్నాను అని అంటూ అతనికి 2500/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

# ఉపాధిహామీ శ్రీ శక్తి భవనాలకు మోక్షం ఎప్పుడో....?

(మొదటిపేజీ తరువాయి)

మండల పరిషత్ కార్యాలయంలో పైన భాగం మరియు వెలుగు కార్యాలయాలలో ఇరుకగా గదులు ఉండటం వలన ఉద్యోగులు ఇబ్బందులు పడుతూ మదన పడుతున్నట్లు తెలుస్తుంది. ఇకనైన ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మాణం చెప్పేసిన ఈ భవనాలు పూర్తి స్థాయిలో వాడుకలో తెచ్చినట్లయితే మాకు కొంచం వెసులు బాటు ఉంటుందని ఉద్యోగులు అంటున్నారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద రైతులు కూలీలు దరఖాస్తు పెట్టుకోడానికి ప్రత్యేక కార్యాలయం లేక ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలుస్తుంది.ప్రతి వారం వెలుగు కార్యాలయానికి వచ్చే వివోపిలు ప్రస్తుతం ఉన్న కార్యాలయం ఇరుకగా ఉండటం వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా నిర్మించిన కార్యాలయం ఉన్నట్లయితే ప్రతి వారం సమావేశానికి వచ్చే మాకు బాగుంటుందని అంటున్నారు ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు అసంపూర్తిగా ఉన్న ఉపాధి హామీ ,శ్రీ శక్తి భవనానికి మోక్షం కల్పించాలని కోరుతున్నారు.

# ఆలయంలో విశేష పూజలు

## ప్రధానాలయ క్యూలైన్‌లో భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ంయాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం వేకువ జామున మొదలైన కైంకర్యాలు రాత్రి శయనోత్సవముతో ముగిసాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది.వరస సెలవు రావడంతో యాదాద్రి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగిందని చెప్పవచ్చు..ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాదవిక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం వచ్చిన ఆదాయం 67,62,214.

# సాయి నిలయం గొప్ప ప్రారంభం

## అన్ని సదుపాయాలు కల్పించాం

## బాలాజీ నాయక్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సాయి నిలయంలో అతి తక్కువ ధరలకు ప్లాట్ దొరుకుతుంది అని సాయి నీలయం ఎండి బాలాజీనాయక్ అన్నారు. ఎన్నో వెంచర్లు చేసాం అని మనోరమ వెంచర్ చేశామని ఏ వెంచర్ చెసిన డీటీసీపీ లే అవుట్ ఖచ్చితంగా ఉంటుంది అని ఏవెంచర్ చేసిన నమ్మకంతో చేయాలి అని అయన అన్నారు. డైరెక్టర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ అతి సమీపంలో జిల్లా ఉండటం జిల్లా కలెక్టర్ కార్యాలయం కూడ దగ్గరకి వస్తుందని నేను 4ప్లాట్ బుక్ చేసానని అలర్ట్ అయినా అన్నారు. హైదరాబాద్ రోడ్డులో రేట్లు పెరుగుతాయి అక్కడ కొనండి అని అయన అన్నారు. ఈ రోజు ప్లాట్ బుక్ చేసుకున్న వారికీ గజం 500రూపాయలు తక్కువగా తీసుకుంటా మని అయన అన్నారు. ప్లాట్ తీసుకున్న వారికీ ఇల్లు బ్యాంక్ రుణ సదుపాయాలు కల్పించి ఇల్లు కట్టి ఇస్తామని బాలాజీ నాయక్ అన్నారు.



# బిజెపి బూత్ కమిటీలు ఎన్నిక



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పలివెల, కోరటికల్, చీకటి మామిడి గ్రామాలలో ఆదివారం బూత్ కమిటీల సమావేశం నిర్వహించినారు.అనంతరం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులకు ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కొరకు సభ్యులందరూ శాయ శక్తుల కృషి చేసి భువనగిరి గడ్డ బిజెపి జెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి బుడిగ అశోక్ గౌడ్, బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్, నియెజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య, కర్నాటి లింగయ్య, మేక మాధవ రెడ్డి, సీనియర్ నాయకులు పందుల యాదయ్య, బ్రహ్మచారి, జిడిమడ్ల జానీ పలివెల బూతు కమిటీ అధ్యక్షులుగా బత్తుల వెంకన్న, గజ్జెల లింగస్వామి, అనంత నాగేష్, మునికుంట్ల సాయి, బొడ్డుపల్లి అంజయ్య, జిక్కల మధు ఎన్నికయ్యారు.

# కాలుష్యం కక్కుతున్న రైస్ మిల్లులను మూసివేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మిల్లులపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. ప్రజా ఆరోగ్యానికి నష్టం కలిగిస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేవారు. శ్రీ మల్లిఖార్జున రైస్ మిల్లు జాన్‌పహాడ్ రోడ్డుకు పక్కన ఉండటం వల్ల మిల్లు నుండి వచ్చే దుమ్ము, ధూళి, రోడ్డుపై వెళ్లే వాహనదారుల కళ్లలో పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయన్నారు. ధర్నా చేస్తున్న మహిళలపై మిల్లుల యాజమాన్యం దౌర్జన్యం చేయటం దారుణమన్నారు. ధర్నా కార్యక్రమంలో ఆకారపు వెంకటేశ్వర్లు, చేపూరి మాలాద్రి, ప్రభాకర్ రెడ్డి, గడ్డం సతీష్ రెడ్డి, తాడోజు శ్రీనివాసులు, ప్రభాకర్ రెడ్డి, రమణమ్మ, సరిత, నందిని, గడ్డం మమత, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, జిల్లా కమిటీ సభ్యుడు వాసపల్లయ్య, సయ్యద్‌హుస్సేన్, విపైఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలోకి ప్రజా నాయకుడు

## రైతన్నకు అండగా కేసీఆర్

## రమావత్ తులసీ రామ్ నాయక్



కొండమల్లెపల్లి మేజర్ న్యూస్ః మండల పరిధికి చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు రమావత్ తులసీ రామ్‌నాయక్ ఆదివారం రోజున నల్లగొండ జిల్లాలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన రైతన్నకు అండ కార్యక్రమానికి తరలి వెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతేరాజు అన్న చందాగా అప్పటి ప్రభుత్వంలో ఆనందంగా ఉన్నారని, ఇప్పుడు రైతులు మళ్లీ అర్తనాదాలతో నీళ్లు లేక పంట చేతికి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది అని వారు తెలిపారు. ప్రజల కష్టాలు చూడటానికి తమ నాయకులు కేసీఆర్ మళ్లీ ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాడు అని తెలిపారు. అలాగే మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని చూస్తుంటే బాధగా ఉందని తెలిపారు.

# వీధి కుక్కల దాడిలో జింకలు మరణం





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట పుణ్యక్షేత్ర సమీపంలో ఆంజనేయ అభయ అరణ్యం జింకల పార్కుకు గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన పార్క్‌లో వీధి కుక్కల దాడిలో జంకలు మరణించడం బాధాకరం దీనికి సంబందించిన ప్రభుత్వ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ యాదగిరి గుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ డిమాండ్ చేశారు సమావేశం లో పాల్గొన్న పట్టణ ప్రధాన కార్యదర్శి : ఆకుల చంద్రమౌళి యాదవ్, ఉపాధ్యక్షులు : బందరపు మల్లేష్ గౌడ్, కృష్ణ గౌడ్ దొమ్మాట,ప్రభాకర్, కర్రే శ్యామ్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



కొండమల్లెపల్లి మేజర్ న్యూస్ః మండల కేంద్రంలో శనివారం రాత్రి సుమారు 7ః30 గంటల ప్రాంతంలో స్థానికంగా నివసించే జాగటి యాదగిరి అనే వ్యక్తి హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# నేటి గ్రామోత్సవాన్ని జయప్రదం చేయండి



నేరడుచర్ల మేజర్ న్యూస్ః నేరడుచర్లలో తహసిల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయంలో ప్రతిష్టించనున్న విగ్రహాల ఊరేగింపు ఏప్రిల్ ఒకటి సోమవారం స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని ఈ ఊరేగింపులో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని శ్రీ కోదండ రామాలయం నిర్మాణ కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఆలయంలో ప్రతిష్టించనున్న శ్రీ సీతారాముల లక్ష్మణ ఆంజనేయ జయ విజయ విగ్రహాల ఊరేగింపు చేయనున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది

## డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దేశ అభివృద్ధికి మలుపు



హాలియా, మేజర్‌న్యూస్ : సమాచార హక్కు కమీషన్‌లో నాతో పాటు 8 మంది సభ్యుల నియామకంలో కీలక పాత్ర పోషించిన నాటి హెూం మంత్రి కుందూరు జానారెడ్డి కృషి అభినందనీయమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. హాలియాలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పెద్దలు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి, ఆయన వారసుడు నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘువీర్‌ను గెలిపించేందుకు మేధావులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్‌లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. దేశ సమగ్రతను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృతులను, లౌకికవాదం, సమానత్వం రక్షించబడాలంటే దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్‌ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, గృహహింస చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు.ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు.సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుడు గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు పేర్కొనడం హర్షనీయమన్నారు.భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ లోక్‌సభ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు.కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎస్.హెచ్.వి.ఎస్ సలహాదారులు కోటగిరి దైవదినం, ఎస్.ఎస్.వి.ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బైరు సైదులు గౌడ్, ఎస్.ఎస్.వి.ఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, ఎస్.ఎస్.వి.ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధమల్ల జయంత్, ఎస్.ఎస్.వి.ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యర్రమల హేమలత, ఎస్.ఎస్.వి.ఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఆనంత్ ప్రకాష్, అబ్రర్ మొయినుద్దీన్, ఎస్.ఎస్.వి.ఎస్ వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, ఎస్.ఎస్.వి.ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోటే రైతుల సంక్షేమం సాధ్యం

## ఇంకా దొర అనే అనుకుంటున్నాడు

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పిన ఆయన తీరు మార్చుకోలేదు ఇంకా దురహంకారంతో వ్యవహరిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో పథకాలను అమలు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు అన్ని విధాలుగా పథకాలు అందిస్తూ దానితో పాటు విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. గతంలో నువ్వు ఏమి చేయలేకనే నీకు బుద్ధి చెబితే ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని రైతుల పొలాలకు వెళ్తున్నావని ప్రశ్నించారు. కాళేశ్వరం అని చెప్పి లక్షల కోట్లు దండుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసావని అన్నారు. తెలంగాణ ప్రజలు నిన్ను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేస్తే ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తూ మళ్ళీ రైతుల పొలాల్లోకి ఏ ముఖం పెట్టుకుని వెళ్తున్నావని మండిపడ్డారు. గత సంవత్సరం వర్షాలు తక్కువ పడటం వల్లే భూగర్భ జలాల్లో నిరు లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల కరువు రాలేదని వర్షాలు లేక ప్రాజెక్టులన్ని ఎండిపోయాయని తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోవడం బాధాకరమే వారి గురించి మా ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. గత ఎలక్షన్స్ లో నిన్ను ఫామ్ హౌస్‌కు పరిమితం చేస్తే మళ్లీ ఎలక్షన్స్ వచ్చాయని పల్లెబాట పట్టావని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోటే రైతుల సంక్షేమ సాధ్యమవుతుందని బీర్ల ఐలయ్య అన్నారు. కెసిఆర్ చిల్లర మాటలు బంద్ చేసి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్ష పాత్రను సంక్రమంగా వహించాలన్నారు. విప్ వెంట ఎంపీపీ చిర శ్రీశైలం కానుగు బాలరాజు ఉన్నారు.

# బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వీరస్వామి, శ్రావణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ నాగేశ్వరరావు అల్పాహారం విందు అందించారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వంటెపాక జానకి ఏసయ్య, బొల్లికొండ కోటయ్య, జగ్గు నాయక్, రాణి శ్యామ్ బాబు, తబిత, మౌనిక, శారా జ్యోతి, మోజెస్, సునీత, ద్రాక్షావల్లి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

ఊరూరా గ్రామీణ గ్రంథాలయాలు నిర్మాణం కావాలని

# పుస్తకాలు జీవిత గమనాన్ని మారుస్తాయి

## సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మునిపంపులలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం అభినవ పోతన గ్రంథాలయాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ చదువు సమాజాన్ని ఉన్నతంగా తిర్చిదిద్దే బలమైన ఆయుధమని గ్రంథాలయాల ద్వారా అది సాధ్యమని, ఆయన అన్నారు. గ్రామస్తులు చందాలు వేసుకుని గ్రంథాలయాలు నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులు సుదుర ప్రాంతాలకు శిక్షణకు పోలేక ఉద్యోగాలకు పోటీపడలేక పోతున్నారని, ఇలాంటి గ్రంథాలయాల ద్వారా పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని, ఆయన అన్నారు. చిన్న వయసులో దేశంకోసం ప్రాణాలు అర్పించి చివరిదాకా పుస్తకాలపై మక్కువ చూపిన భగత్ సింగ్ పేరుతో విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించడం నేటి తరానికి స్ఫూర్తిని నింపడమే అన్నారు. గ్రంథాలయాన్ని విద్యార్థి, యువత సద్వినిమోగం చేసుకోవాలని, సుద్దాల అశోక్ తేజ అన్నారు. గ్రామీణ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని కవి, రచయిత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య అన్నారు. మునిపంపుల గ్రాంథాలయాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ సమాజం మారుతున్నా పుస్తకాల ప్రాదాన్యత మారదని, ఆయన అన్నారు. మునిపంపులలో అందరి దాతల సహకారంతో సాంకేతిక జోడించి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందించాల్సిన అంశమని, డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాస్తవ్యులు ఎ.ఎస్.పి మిర్యాల ప్రభాకర్,క్రెడాయి జాతీయ కార్యదర్శి గుమ్మి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ యండి.జహాంగీర్,ఎస్.ఐ గంటేపాక నర్సింహ్మ, మేక అశోక్ రెడ్డి, జల్లెల పెంటయ్య, కల్లూరి మల్లేషం,ఇంచార్జి యంపిపి నాగటి ఉపేందర్, యంపిటిసి నాగటి ఉపేందర్, బొడ్డుపల్లి వెంకటేశం, సభాధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# గుట్ట మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగిగుట్ట పట్టణంలోని మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతనను కొనియాడారు. మనుషులంతా సోదర భావంతో ఉండాలని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని అన్నారు.

# ఘనంగా అగ్ని గుండాల కార్యక్రమం



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారిని పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించగా అనంతరం అగ్ని గుండాల మీదుగా ఆలయంలోకి ప్రవేశించారు. అగ్నిగుండాల మహోత్సవాన్ని భక్తులు తిలకించి, మొక్కలు కోరుకున్నారు. మెట్టు మంగేష్ నాగలక్ష్మి, గణేష్, శ్రీలత, పల్లెర్ల కళ్యాణి, వెంకన్న, పోచం కవిత, హరిప్రసాద్ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మహిళకు ఆర్థిక సాయం

శాలిగౌరారం మేజర్ న్యూస్ః రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబంలో సంవత్సరం లోపే భర్తను, కొడుకును పోగొట్టుకున్న శాలిగౌరారం ఎస్‌సీ కాలనీకి చెందిన ఎలిజాల భిక్షమమ్మకు స్థానికులు 16500 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కాలనీకి చెందిన వార్డ్ మెంబర్ గుండ్ల సురేష్ అనాథ అయిన ఎలిజాల బిక్షమమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని స్థానిక వాట్సప్ గ్రూపులో పెట్టాడు. వెంటనే స్పందించిన స్థానికులు మానవ సేవయే మాధవ సేవ గా భావించి తమకు తోచిన విధంగా ఆర్థిక సాయం చేయగా మొత్తం 16500 రూపాయలు వచ్చాయి. వచ్చిన డబ్బులను బిక్షమమ్మకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల సురేష్, గుండా శంకర్, గంట మహేష్, బండారు రఘు, తమ్మిశెట్టి వెంకటేష్, బండారు శేఖర్, బండారు లింగయ్య, సంచు ముత్తయ్య, యాదయ్య పాల్గొన్నారు.

# గుండ్లపల్లి విద్యుత్ లైన్‌మెన్ గుణగంటి బాబుపై బదిలీ వేటు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట సెక్షన్ విద్యుత్ విభాగం గుండ్లపల్లి లైన్మెన్గా విధులు నిర్వర్తిస్తున్న గుణగంటి బాబుపై బదిలీ వేటు పడింది. పలు ఆరోపనలపై ఆయనను గత 10 రోజుల క్రితం భువనగిరి డివిజన్ కేంద్రానికి అటాచ్ చేయగా శనివారం ఆయనను మోత్కూర్ సబ్ స్టేషన్కు బదిలీ చేసిన్నట్లు డీఈ మల్లిఖార్జున్ తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కోసం రూ. 75 వేలు వసూలు చేయడంతోపాటు ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతే రూ.10వేలు వసూలు, కొత్తగా నిర్మించిన ఇళ్లకు మీటర్ కోసం రూ.10 వేలు, వసూలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారని జిల్లా విద్యుత్ అధికారులకు గుండ్లపల్లికి చెందిన రైతులు ముక్కెర్ల శ్రీశైలం, కంబాల ప్రవీణ్, రాజు పిర్యాదు చేసిన్నట్లు వెల్లడించారు. విద్యుత్శాఖలో టీఆండీ బడ్జెట్లో ప్రజాఅవసరాల నిమిత్తం సాధారణంగా విద్యుత్శాఖకు సంబంధించిన డబ్బులను ప్రైవేట్ పనులకు వినియోగించి నిధులను దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అధికారులు దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. దీంతో విచారణ కమిటిని వేసి బాబురావుపై పూర్తి విచారణ చేపట్టామని, తక్షణ చర్య కింద ఆయనను భువనగిరికి అటాచ్ చేయగా తాజాగా మోత్కురు బదిలీ చేశామన్నారు. ఆయనపై నెలకొన్న అభియోగాలపై విచారణ కొనసాగుతుందని తుది నివేదిక అనంతరం శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని డీఈ తెలిపారు. విధులపట్ల అలసత్వం పాటిస్తూ నిధుల దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఎన్నికల సన్నాహక సమావేశం విజయవంతం చేయండి

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ మేజర్ న్యూస్ః నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని, ఇట్టి సమావేశానికి బీఆర్ఎస్ తెలంగాణ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి వర్యులు, కెటిఆర్ హాజరవుతున్నారన్నారు. కావున బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్తకర్తలు, పట్టణ మరియు అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ కమిటీ అధ్యక్షులు, కార్యవర్గం, గ్రామ మరియు టౌన్ వార్డుల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, రైతు విభాగం, మహిళా విభాగం, కార్మిక విభాగం, యువజన విభాగం, విద్యార్థి విభాగం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విభాగాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభిమానులు సకాలంలో నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో చేరుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజం

## హుజూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కెసి ప్రశాంత్ ఉద్యోగ విరమణ



హుజూర్ నగర్ మేజర్ న్యూస్ః ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ సహజమని హుజూర్‌నగర్ సబ్ రిజిస్టార్ కెసి ప్రశాంత్ కుమార్ అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి మార్చి నెలలో పదవీ విరమణ చేసిన సబ్ రిజిస్టార్ కెసి ప్రశాంత్ కుమార్‌ను రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులు, దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంఛార్జీ సబ్ రిజిస్టార్ షఫీ, జిల్లా రిజిస్టార్ కార్యాలయ ఉద్యోగులు, పలువురు దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు, కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ రిజిష్ట్రేషన్ శాఖలో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, వారి శేషజీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ సబ్ రిజిస్టార్ షఫీ, రిజిస్టార్ కార్యాలయ ఉద్యోగులు శ్రీనివాస్, కమ్రుద్దీన్, దస్తావేజు లేఖరులు, బాలు, మీరా, దయాసాగర్, వీరేష్, అష్రఫ్, నరేందర్ రెడ్డి, బద్రి, శివ, కార్యాలయ సిబ్బంది కిరణ్, మస్తాన్ జానీ, రవీందర్‌చ, మధు, రజాబ్ అలీ, వినోద్ పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా ఇంతియాజ్ ఆద్వర్యంలో పంపిణి




భువనగిరి మేజర్‌న్యూస్ఃపవిత్ర రంజాన్ మాసం సందర్భంగా భువనగిరిలోని పేద ముస్లీంలకు హైద్రాబాద్‌కు చెందిన మేరాజ్ గ్రూప్ ఆఫ్ వారి సహకారంతో యాదాద్రిభువనగిరి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సోసైటి ఆద్వర్యంలో సుమారు రూ॥ 2లక్షల విలువ గల నిత్యావసర సరుకులను స్దానిక ఇస్లాంపూర మసీద్ వద్ద అందజేసారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాటలాడుతు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడ హైద్రాబాద్‌కు చెందిన మేరాజ్ గ్రూప్ ఆఫ్ వారి సౌజన్యంతో పంపిణి చేయడం జరిగినదని తెల్పారు. వారిని అల్లా ధీవించాలని, పేద ముస్లీంలకు ఇంకా అనేక రకాలుగా సేవలు అందించాలని కోరారు. ఆనంతరం నీరు పేద ముస్లీంలు మాటలాడుతు గత కొన్ని సంవత్సరాలుగా పవిత్ర రంజాన్ మాసంలో తము రంజాన్ తోఫా ఇవ్వడం వలన తమ కుటుంబాలలో పవిత్ర రంజాన్ పండుగను గొప్ప కోనియాడుతున్నామని తెల్పారు. అందుకు నదీమ్ ఖాన్ కి ప్రత్యేక ధన్యవాదంలు తెల్పుతున్నామని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సోసైటి ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తీయాక్ అహ్మద్, కార్యదర్శి షానూరు, కోశాదికారి రషీద్, సహయ కార్యదర్శి జిలాని, మసీద్ కమీటి సభ్యులు గౌరీ, సిరాజ్, షకీల్ తదితరులు పాల్గోన్నారు.

# వైభవంగా శ్రీరామ తారక, మన్యు పాశుపత హోమం

## దేవాలయ కమిటీ సభ్యులు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న బ్రహ్మోత్సవాల భాగంగా ఆది వారం ఉదయం హోమ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 70 సంవత్సరాలు నిండిన వృద్ధ దంపతులకు దేవస్థాన కమిటీ, రంగారెడ్డి జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు ఆధ్వర్యంలో దంపతులను ఘనంగా సన్మానించారు. పూజానంతరము తీర్థప్రసాదాలు భోజనాలు ఏర్పాటు చేశారు. ఇట్టి పూజా కార్యక్రమాలు బ్రహ్మోత్సవాలు నిర్వహించినందుకు ఆలయ కమిటీ చైర్మన్ ఊరే. లక్ష్మణ్‌కు, ధర్మకర్తలకు తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది. లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము అర్చకులు ఆశీర్వదించారు. రాత్రి 8 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామికి తులాభారం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు వారి కుటుంబ సభ్యులు, ఆలయ ధర్మకర్తలు, గడ్డం ఆంజనేయులు, మద్దెల కృష్ణ, కే.లక్ష్మమ్మ జంగయ్య, నారాయణ చారి, మాస భాస్కర్, మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పి.ముత్తు, ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ మొగిలి కిషన్, వర్తక సంగం, కిరాణా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, పురోహితులు తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని జాన్ పహాడ్ రోడ్డు నందు బట్టలు కుట్టుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదలైన ఎస్సే మహే బల్లి , రాపోలు శంకర్ వీరిద్దరూ ప్రధాన వీధిలో ఎండలో ఉండి కుట్టు మిషన్ పనిచేస్తున్న వీరిని లయన్స్ క్లబ్ సభ్యులు గుర్తించి వీరికి క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి డిస్ట్రిక్ చైర్‌పర్సన్ బట్టుమధు ఎండ నుండి రక్షణ కొరకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లాప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వీధుల వెంట కట్టు మిషన్ పని, ఇతర చిరు వ్యాపారాలు చేసుకుంటున్న నిరుపేదలకు లయన్స్‌క్లబ్ సేవే లక్ష్యంగా పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి పూర్వ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్‌కందిబండ శ్రీనివాస్ రావు క్లబ్ సభ్యులు కనకయ్య, జగిని సురేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

## ఎం.ఎస్.విద్యా సంస్థల సీఈఓ ఎస్.ఎస్.రావు







కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని ఎం ఎస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావు అన్నారు. అక్షయ ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ వార్షికోత్సం, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ బి ఎల్ నరసింహారావు హాజరై మాట్లాడారు. ఎస్ ఎస్ రావును ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు బాలాజీ, శిరీష్, ఫాతిమా, సత్యనారాయణ, రాజు, మౌనిక, లావణ్య, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్ కే పరిమితమైన బీఆర్ఎస్ గత పాలన

## – చామల కిరణ్ కుమార్‌రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ః మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇక నాటకాలు బంద్ చేయాలని,గత 10 సంవత్సరాల కాలంలో ఫామ్ హౌస్ కే పరిమితమైన పాలనను తెలంగాణ ప్రజలు నేడు త్రిప్పి కొట్టి కాంగ్రేస్ పార్టీకి పట్టం కట్టినారని,100 రోజులలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రేస్ అభ్యర్ది చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు.ఆదివారం పలు నియోజక వర్గాలలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటనలలో భాగంగా తుంగతూర్తి నియోజక వర్గంలో ని వెలుగుపల్లికి వచ్చి ఎండిన పంట పోలాలను చూడాలను కుంటున్న కేసిఆర్,గత కాంగ్రేస్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గియ వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న బయ్యన్న వాగు ఉంది.అందులో 7 కిలోమీటర్ల కాలువలు తవ్వితేనే ఈ రోజు రుద్రమదేవి చెరువుకు నీరు అందుతున్నదని తెల్పారు.గత 10 సంవత్సరాలు అదికారంలో ఉండి రెండు కిలోమీటర్ల కాలువలు కూడ త్వవలేదని అన్నారు.అందుకే ఇక్కడ ఈ పరిస్దితులు వచ్చానాయని తెల్పారు.అదేవిదంగా గతంలో మీ అల్లుడు హరీష్ రావు,ప్రస్తుత బిజెపి అభ్యర్ధి బూర నర్సయ్య గౌడ్ ఇక్కడికి వచ్చి రిజర్వాయర్ నుండి మూడున్నర టీఎంసీల నీరు తీసుకు వచ్చి ఈ ప్రాంతంను పచ్చదనంగా మారుస్తామని ఇచ్చిన హామీ ఎమైనది అని ప్రశ్నించారు.ప్రజల సమస్యలను ఎనాడు పట్టించుకోకుండ కేవలం ఫామ్ హౌజ్‌కే పరిమితమతే,గత శాసన సభ ఎన్నికలలో తమను ఫామ్ హౌజ్‌కే పరిమితం చేసారని అన్నారు.లక్షల కోట్లు పెట్టి ప్రాజెక్టులు కట్టితే అప్పుడే అవి కూలిపోవడం జరుగుతుందని అన్నారు.ఇక నైన ప్రజలు ఇచ్చిన తీర్పునైన గుర్తించి మసలుకోవాలని అన్నారు.

# శ్రీ కృష్ణ యూత్ ఆద్వర్యంలో రూ॥25,100 ఆర్దిక సహాయం



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి మండల పరిదిలోని వడాయిగూడెం గ్రామాన్నికి చెందిన గోడిసెల కృష్ణ కుటుంబానికి శ్రీ కృష్ణ యూత్ ఆద్వర్యంలో 50కేజీల బియ్యం,రూ॥25,100 ఆర్దిక సహాయంను అందించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు వారి కుటుంబంను సందర్శించి వారిని పరామార్శించి,మనోధైర్యంను అందించారు.అసోసియోషన్ గౌరవ అద్యక్షులు శెట్టి గోపాల్ సభ్యుల సహకారంతో అందించడం జరిగినది.ఇద్దరి పిల్లల చదువుల విషయంలో తాము అన్ని విధాలుగా ఆదుకుంటామని తెల్పారు.ఈ కార్యక్రమములో అధ్యక్షులు మాటూరి ఉపేందర్ గౌడ్,మాజీ గౌరవ అద్యక్షులు శెట్టి యాదగిరి,సుప్రీం యాదవ్,కార్యదర్శి శెట్టి ఆశోక్,గౌట్టెటి వెంకటేశ్,పబ్బాల రమేష్,గౌట్టెటి యాదగిరి,మాజీ ఆద్యక్షులు జిట్ట నరేష్,నల్లాల రాజు,సుక్కల శ్రీశైలం,నోముల శ్రీశైలం తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః ఆదివారం నాడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. 10,000 మందికి పైగా కార్యకర్తలు హాజరయ్యారు. ఐఎసిసి ఇంఛార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడి, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో కాంగ్రెస్ 13-14 ఎంపీ సీట్లు గెలుచుకుంటుందని కెప్టెన్ ఉత్తమ్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పట్ల వారి చిరకాల అంకితభావం, నిబద్ధత, చిత్తశుద్ధి, త్యాగం ఎప్పటికి గుర్తుండిపోతాయని కాంగ్రెస్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

# కేసీఆర్ పర్యటన రద్దు

నిడమనూర్ మేజర్ న్యూస్ః బీఆర్ఎస్ శాసనసభ పక్ష నాయకుడు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆదివారం మండలంలోని వేంపాడ్ గ్రామంలో సాయంత్రం 4:30 గంటలకు ఎండిన పంట పొలాలు పరిశీలనలో భాగంగా పర్యటన ఉండగా చివరి నిమిషంలో రద్దయింది. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసీఆర్ వస్తాడని ఒక గంట ముందే బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు అక్కడికి చేరుకున్నారు. తన నాయకుడు వస్తాడని ఎదురుచూసిన వారంతా నిరాశతో వెనుదిరిగారు.

# దాతృత్వం చాటుకున్న భీమిడి ప్రదీప్ జి

చౌటుప్పల్ మేజర్ న్యూస్ః చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూర్పింటి యాదయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్ జి ఆర్ధిక సహాయం చేసి తన దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, మండల ఓబిసి ప్రధాన కార్యదర్శి బాతరాజు రాజీవ్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు తూర్పింటి రమేష్, యూత్ అధ్యక్షులు డిల్లి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాచకొండ ప్రవీణ్, చొప్పరి సాయి, చేగురి దేవేందర్, పులిగిల్ల లింగస్వామి, పిట్టల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# భగవాన్ ఏసుకు చావు, పుట్టుకలు లేవు



కోదాడ (హుజూర్ నగర్), మేజర్ న్యూస్ : భగవాన్ ఏసుకు చావు, పుట్టుకలు లేవని ఇందూ జ్ఞాన వేదిక, ప్రబోధ సేవా సమితి కోదాడ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురంలో ఆదివారం జకాత్ (దేవుడి సేవ) నిర్వహించారు. ధర్మం గురించి మానవులకు తెలియకుండా పోయి, అధర్మాలు వృద్ధి చెందినప్పుడు సృష్టి అంతటా వ్యాపించిన పరమాత్మ మానవుడి వీర్య బిందువు అవసరం లేకుండానే తనంతట తానుగా జన్మ తీసుకొని భూమిపైకి వచ్చి ధర్మం గురించి బోధించి వెళ్తాడన్నారు. కర్మ ఉంటే జన్మ ఉండేలా చట్టం చేసిన పరమాత్మ, తాను సైతం చట్టాన్ని అతిక్రమించకుండా కర్మ లేని పరమాత్మ ధర్మసంస్థాపన కోసం తన కర్మను తానే లిఖించుకొని మానవ రూపం ధరించి అందరి మాదిరిగానే కష్ట, సుఖాలు అనుభవిస్తూ తాను వచ్చిన పని పూర్తి చేసి వెళ్తాడన్నారు.

***దేవుడు, భగవంతుడు ఈ రెండు పదాలకు అర్థం తెలుసుకోండి***

పరమాత్మ తల్లి గర్భం నుంచి శరీరంతో వస్తున్నాడు కనుక జన్మ తీసుకున్నప్పుడు భగవంతుడు (భగవాన్) అని పిలువాల్సి ఉంటుందన్నారు. మనం కూడా తల్లి గర్భం నుంచి జన్మిస్తున్నాం కదా మనం కూడా భగవంతులమే కదా అనే అనుమానం వెంటనే మీకు వచ్చి ప్రశ్న అడిగినప్పుడే జ్ఞానం అర్థమవుతుందని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరించాడన్నారు. జనన మరణ సిద్ధాంతం పేరుతో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన గ్రంథంలో ఆయా అంశాలను వివరించాడన్నారు. మనం తల్లి గర్భం నుంచి జన్మించడం లేదన్నారు, కేవలం మన శరీరం మాత్రమే తల్లి గర్భం నుంచి బయటకు రాగానే, వేరే దగ్గర మనం చనిపోయి, ఆత్మ (దేవుడు) తీర్పు తీర్చిన అనంతరం మరలా జన్మకు కర్మ కేటాయించబడి, కర్మానుసారం తయారుకాబడిన శరీరంలోకి ప్రవేశిస్తున్నామన్నారు. దేవుడు జన్మ తీసుకున్నప్పుడు అణువణువునా వ్యాపించిన పరమాత్మ ఎవరి అవసరం లేకుండా తనకు తానుగా జన్మించడాన్ని ఖుదా (భగవాన్) అని పిలువాల్సి ఉంటుందన్నారు. చాలా మంది స్వామీజీలకు దేవుడు (నిరాకారం) అని ఎప్పుడు పిలువాలో, భగవంతుడు (సాకారం) అని ఎప్పుడు పిలువాలో తెలియదన్నారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు జ్ఞాన బోధ ద్వారానే అన్ని విషయాలు బహిర్గతం అయ్యాయని గుర్తుచేశారు. దేవుడు అంటే అది ఆయన పేరు కాదని, దేవుడు అంటే దెవులాడబడేవాడు (వెతకబడేవాడు) అనే అర్థం వచ్చేలా దేవుడు అని పిలుస్తున్నారని వివరించారు. భగవాన్ ఏసుక్రీస్తు కన్య అయిన మరియమ్మ (మేరీ) గర్భంలో జన్మించాడన్నారు. రావణ బ్రహ్మ, శ్రీకృష్ణ, ఏసుక్రీస్తు, యోగి వేమన వీరంతా భగవాన్‌లు అని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు బోధనల ద్వారా మనకు తెలిసిందన్నారు. జ్ఞానం తెలుసుకునేందుకు త్రైత సిద్ధాంత భగవద్గీత చదవాలన్నారు.

***ధర్మం గురించి తెలుసుకోండి***

ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు జ్ఞాన బోధ ప్రకారం ధర్మం అంటే ఒక పదార్థానికి ఉండే సహజ లక్షణం అన్నారు. పరమాత్మ నుంచి వియోగం కారణంగా జన్మ ఎత్తిన మానవులు ధర్మం గురించి తెలుసుకొని, ఆచరించినప్పుడు (యోగం చేసినప్పుడు) కర్మలన్నీ కాలిపోయి దేవుడిలోకి ఐక్యం అవుతారన్నారు. దేవుడి ధర్మాలు కాలానుగుణంగా మారేవి కావన్నారు. ధర్మం సనాతనమైనది అంటే దేవుడు ఎప్పటికీ ఉండేవాడు, ధర్మాలు మారేవి కాదన్నారు. దేవుడి సంకల్ప ఫలితమే సృష్టి అన్నారు. సృష్టి ఏర్పడిన వెంటనే మానవుడు మరలా దేవుడిలోకి ఐక్యం అయ్యే ధర్మాల గురించి బోధించడం జరిగిందన్నారు. శ్రద్ధ లేకుండా ప్రకృతి (మాయ) ధ్యాసలో ఉన్న మనం స్వధర్మాన్ని విస్మరించి, పర ధర్మం (ప్రకృతి ధర్మం)లో ఉండడం వలన చావు, పుట్టుకల ద్వారా శరీరాలు మారుతూ కర్మలను అనుభవిస్తున్నామన్నారు.

***ఎప్పుడు భగవంతుడు జన్మ తీసుకున్నా బోధించే జ్ఞానం ఒక్కటే***

భగవంతుడు ఎప్పుడు జన్మ తీసుకున్నా సృష్టి ఏర్పడిన సమయంలో చెప్పిన జ్ఞానాన్ని మరలా గుర్తుచేస్తూ జ్ఞాన బోధ చేసి వెళ్తాడన్నారు. భగవాన్ రావణ బ్రహ్మ తన రాజ్యంలో అధర్మాలైన యజ్ఞాలు, దానాలు, వేదధ్యయనం, తపస్సులు చేయకుండా కట్టడి చేయడంతో పాటు తన రాజ్యంలోని సైన్యాన్ని, సిబ్బందిని తీసుకెళ్లి యజ్ఞాలను ధ్వంసం చేయించే వాడన్నారు. దీనిని మనం అర్థం చేసుకోలేక రావణ బ్రహ్మను తప్పుగా అర్థం చేసుకున్నామన్నారు. అయినప్పటికీ మనం అధర్మ ఆచరణ చేయకుండా ధర్మాచరణ వైపు భగవాన్ రావణ బ్రహ్మ మనల్ని ధర్మం వైపు నడిపే ప్రయత్నం చేశాడన్నారు. ఇప్పటికైనా భగవాన్ రావణ బ్రహ్మ గొప్పతనాన్ని గుర్తించి ధర్మం గురించి తెలుసుకోవాలన్నారు. తర్వాతి కాలంలో జన్మ తీసుకున్న భగవంతుడైన శ్రీకృష్ణుడు కూడా భగవద్గీత బోధలో యజ్ఞ, దాన, వేద, తపస్సుల వలన దేవుడిని తెలుసుకోలేరని స్పష్టం చేశాడన్నారు. మరలా భగవాన్ ఏసు క్రీస్తు వచ్చినప్పుడు తానే నిత్య జీవం అని, ఆత్మ ద్వారానే పరమాత్మను చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశాడన్నారు. తన శిష్యుడు కావాలంటే భార్యా, పిల్లలు, ఆస్థులు, తల్లిదండ్రులతో పాటు ప్రాణాన్ని సైతం ద్వేషించాల్సి ఉంటుందన్నారు. తన శిలువను తాను మోసుకుంటూ ఏసుక్రీస్తును వెంబడించినవాడే మాయ (సైతాన్)ను జయించి పరలోకాన్ని చేరగలుగుతాడని బోధించాడన్నారు. తర్వాతి కాలంలో యోగి వేమన భగవాన్ తన పద్యాల ద్వారా భగవద్గీతా జ్ఞానాన్ని, బ్రహ్మ విద్యా శాస్త్రాన్ని ఇమిడ్చి పెట్టినట్లు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు బహిర్గతం చేశాడన్నారు. నిగూఢ తత్వార్థ బోధిని పేరుతో ప్రబోధానంద యోగీశ్వరులు గ్రంథం రచించి వేమన పద్యాలకు ఆత్మ జ్ఞానంతో కూడిన భావ వివరణ పొందుపర్చాడని పేర్కొన్నారు. వీరబ్రహేంద్ర స్వామి పద్యాలు, పాటల రూపంలో బోధించిన ఆత్మ జ్ఞానాన్ని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మరలా గుర్తుచేసి, బ్రహ్మం గారి తత్వాల వివరము అనే పేరుతో గ్రంథాన్ని రచించి అందుబాటులోకి తీసుకొచ్చాడన్నారు.

***శుభ శుక్రవారమా, అశుభ శుక్రవారమా***

కైపా తదితరులు అప్పట్లో సమాజంలో గురువులుగా, పెద్దలుగా చలామణి అవుతూ ప్రజలను తమ చెప్పుచేతల్లో ఉంచుకున్నారని, భగవాన్ ఏసు తన కర్తవ్యం ప్రకారం మానవులకు ఆత్మ జ్ఞానం బోధిస్తుండడం వలన మనుషులు ఇక తమవద్దకు రారని, తమ మాట వినరని అసూయతో కైపా తదితర పెద్దలు, గురువులు కుట్రపూరితంగా రోమన్ చక్రవర్తికి చాడీలు చెప్పి ఏసుప్రభువుకు శిలువ శిక్ష వేయించారన్నారు. ఏసు ప్రభువుకు చావు, పుట్టుకలు లేకపోయినప్పటికీ, అంతా ఆయన ఆజ్ఞ ప్రకారమే జరుగుతున్నప్పటికీ మనమంతా ఏసుప్రభువు విషయంలో ఏమాత్రం భక్తిపూర్వకంగా, మానవత్వంతో వ్యవహరించలేదన్నారు. ప్రభువుకు శిలువ శిక్ష వేయించడంతో ఇక తమదే రాజ్యం అని, ప్రభువుకు శిలువ శిక్ష వేసిన శుక్రవారం రోజును తమ విజయానికి గుర్తుగా కైపా తదితర పెద్దలు ప్రతి సంవత్సరం పండుగలా చేసుకుంటుంటే, వారిని చూసి సామాన్య మానవులు కూడా ఆ రోజును పండుగలా చేసుకుంటున్నారని, దీనిపై అందరూ ఒకసారి బాగా ఆలోచించాలని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గుర్తుచేశారని వివరించారు. మన ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరైనా చనిపోతే, ప్రతి సంవత్సరం ఆరోజున మనం పండుగలా భావిస్తూ నూతన దుస్తులు ధరించి, రుచికరమైన ఆహార పదార్థాలు తీసుకుంటామా అని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ప్రశ్నించిన విషయాన్ని గుర్తుచేశారు. భగవాన్ ఏసు విషయంలో మనం ఇంకా జాగ్రత్తగా ఆలోచించాలన్నారు.

***ఏసు ప్రభువు మరణానికి కారణమైన శిలువను ఆరాధించవచ్చా***

ఏసు ప్రభువు మరణానికి కారణమైన శిలువను నేడు చాలా మంది ఆరాధిస్తున్నారని, ఈ విషయమై ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు శిలువ దేవుడా ? అని ప్రశ్న వేస్తూ ఒక గ్రంథాన్ని రచించాడన్నారు. ప్రభువు మరణానికి కారణమైన శిలువ (సైతాన్)ను మనం ఆరాధించకూడదన్నారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు హిందువుల తల్లిదండ్రుల ఇంట్లో పుట్టినప్పటికీ స్వమతాభిమానం, పరమత ద్వేషం ఏమాత్రం ఉండదన్నారు. నేటి మానవుడు అన్ని రంగాల్లో తన బుద్ధితో దూసుకెళ్తున్నాడని, దేవుడి విషయంలో మాత్రం అసలు ముందుకు వెళ్లట్లేదన్నారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మానవాళి కోసం త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్‌లతో పాటు 100 గ్రంథాలను రచించాడన్నారు. మానవులు ఆత్మజ్ఞానం తెలుసుకొని దేవుడిలోకి ఐక్యం అవ్వాలనుకుంటే తప్పకుండా త్రైత సిద్ధాంత గ్రంథాలు చదవాలని విజ్ఞప్తి చేశారు.

***ఇంటింటికి గ్రంథాల ప్రచారం***

ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత గ్రంథాలను గోపాలపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందూ జ్ఞాన వేదిక, ప్రబోధ సేవా సమితి కోదాడ కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, సభ్యులు వంగాల మహేష్, ముత్తవరపు శైలజ, శివరామకృష్ణ, నర్సింహారావు పాల్గొన్నారు.

# బెట్టింగ్‌లు పెట్టడం నేరం

## ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా బెట్టింగ్‌పై నిఘా

## బెట్టింగ్ ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు

## బెట్టింగ్ సంస్కృతికి దూరంగా ఉండాలి

## తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ

తిరుమలగిరి మేజర్ న్యూస్ః ఐపీఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా బెట్టింగ్ లాంటి వాటిపై పోలీస్ శాఖ నిఘా ఉంచిందని ఎస్ఐ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని, దీనివల్ల జీవితాలు ఆర్థికంగా నష్టపోయి, కుటుంబాలు నాశ నం అవుతున్నాయని, బెట్టింగ్ సంస్కృతికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత బెట్టింగ్ మాఫియా మాయలో పడవద్దని ఆయన కోరారు. బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ బెట్టింగ్‌లు, ప్రత్యక్ష బెట్టింగ్‌లపై నిఘా ఉంచామన్నారు. పౌరులను, యువతను, విద్యార్థులను ఎవరైనా బెట్టింగులకు ప్రోత్సహించిన, బెట్టింగలు పెట్టడానికి ప్రలోభాలకు గురిచేసినా అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల, యువత, యొక్క నడవడికపై ఆర్థిక పరమైన అవసరాలపై గమనిస్తూ ఉండాలని కోరారు. బెట్టింగ్‌లకు పాల్పడేవారి, బెట్టింగ్ నిర్వాహకులు, మధ్యవర్తులు, ఎవరైనా ఉంటే అలాంటి వారి సమాచారం స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100కు, సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నం. 8712686026 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ... ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి? ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి.

# ప్రభుత్వ భూములపై ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తారా...?

- ఫిరంగినాలాను రక్షించాలని ఫిర్యాదు చేసిన వారిపై ప్రత్యేక్షంగా బెదిరింపులు
- క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందని ప్రశ్నించిన మీడియా ప్రతినిధులను హెచ్చరిస్తున్న అధికారులు
- ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తాం



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 31) : ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు అన్యాక్రాతం అవుతున్నాయని వాటిని పరిరక్షించాలని ప్రశ్నించిన వారిపై కే సులు పెడతామని శంషాబాద్ మండల అధికారులు స్వయానా తహసీల్దార్ ఫిర్యిరుదు చేసిన వారిపై, ప్రశ్నించిన వారిపై కేసులు పెడతామని బెదిరింపులకు దిగడం గమనార్హం. మొన్న శంషాబాద్ మండల పరిధిలోని చూదర్‌గూడ గ్రామంలో గత వైభవ చరిత్రగల ఫిరంగి నాలాను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపార దుండగులు నాలాను పూర్తిగా పూర్చేసి కబ్జాచేసి తమ యొక్క కంపెనీలకు దారులు నిర్మించుకుంటున్నారనీ.. దీనివల్ల ఫిరంగి నాలా పూర్తిగా కనుమరుగై చూదర్‌గూడ గ్రామాని చెందిన పెద్దచెరువుకు పూర్తిగా నీటి ప్రవాహం నిలిచిపోయి చెరువుకూడా పూర్తిగా నీరులేక ఎండిపోయి కనుమరుగైయే అవకాశముంద నీ.. తద్వారా చూదర్‌గూడ గ్రామానికి పూర్తిగా నీటి ఎద్దడి ఎర్పడే పరిస్థితి వుందని చౌదర్‌గూడ గ్రామస్తులు, సీపీఎం పార్టీ నాయులు కలిసి అన్యాక్రాం అవుతున్న ఫిరంగినాలాను పరిశీలించి దీనిని వెంటనే ఆపాలని సదరు కబ్జాదాలుపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సంబందిత నీటిపారుదల అధికారులకు, మండల తహసీల్దారుకు వారు వివిద మాద్యమాల రూపంలో రాతపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. ఇంత జరుగుతున్న ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు స్పందించకపోగా... ఫిర్యాదు చేసిన వారిపై, ఈ విషయంపై ప్రశ్నించిన మీడియా ప్రతినిధులపై, తమ సిబ్బందితో బయటికి తోసేస్తూ మీపై కేసులు పెతామని తహసీల్దారు బెదింపు చర్యలకు దిగడం హెచ్చరించడం దేనికి సంకేతమో వారే తెలుపాలి. ఫిరంగినాలాపై ఇంత జరుగుతున్న తహసీల్దారు సంఘటనా స్థలానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించక పోవడం ఆశ్చర్యయార్ధంగా వున్నది...? ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే ఇలా ప్రవర్తిస్తే వ్యవస్థ ఎమౌతుందని ప్రజలు అనుకుంటున్నారు. ఎన్నికల నియామళి ప్రకారం నా అనుమతి లేకుండ మా కార్యాలయానికి ఎలా వస్తరని మీపై కేసులు నమోదు చుయిస్తామని సదరు ఫిర్యాదుదారులపై బెదిరింపులకు దిగడం ఎంటని వారు ప్రశించారు. భూ కబ్జాదాలను వదిలేసి మాపై కేసులు పెడతామని బెదించడం ఎమిటని ప్రశ్నించారు. ఇలాంటి అధికారులు మకొద్దని ఇలాంటి వారి వల్ల శంషాబాద్‌లో ప్రభుత్వ భూములకు రక్షణ వుండదని ఎమ్మార్వో కార్యలయం ముందు బైఠాయించి కొంతసేపు ధర్యాకు దిగడం అలోచించాల్సిన విషయం. సదరు తహసీల్దారుపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసామని నినాదాలు చేయడం జరిగింది. ఇప్పటికూనా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్పందించి శంషాబాద్‌లో ప్రభుత్వ భూములను జలవనరులను, కుంటలను కపాడాలని విన్నవించారు. లేదంటే ఈ వనరులన్నీ కగితాలకే పరిమితమైయే దుర్భర పరిస్థితి ఏర్పడుతుందని ఫిర్యాదుదారులు అంటున్నారు.



శంషాబాద్ సీపీఎం మండల కార్యదర్శి నీరటి మల్లేష్ ఈ విషయంపై మాట్లాడతు... ప్రభుత్వ భూములకు రక్షకులుగా వుండాల్సిన అధికారులు కబ్జాదారులకు వత్తాసు పలికినట్లుందన్నారు. అన్యాక్రాంతమౌతుందని ఫిర్యాదు చేసిన వారిపై ప్రభుత్వ అధికారులే ప్రత్యేక్ష బెదింపు హెచ్చరికలు చేయడం ప్రజాత్వయంయలో అంతవరకు సమంజసమో ప్రజలు గమనించాలన్నారు. అధికారులు ప్రజలకోసం పనిచేస్తున్నారా...లేక ఇంకెవకోసమా...?అని ఆయన ఈసందర్భంగా ప్రశ్నించారు. అధికారుల తీరు మారకపోతే ప్రజా సమస్యలపై విచారణ చేయకపోతే సీపీఎం పార్టీ తరఫున జిల్తా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

# దెబ్బడగూడలో ఘనంగా ఈదమ్మ బోనాలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన తీగల అనితారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, ఏనుగు జంగారెడ్డి కుటుంబ సభ్యులు**





కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో ఆదివారం ఈదమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆకాంక్షించినట్లు తెలిపారు.

# చల్లా నర్సింహరెడ్డికి సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహరెడ్డికి ప్రభుత్వం అర్బన్ ఫైనాన్స్ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి విస్లావత్ ఆంజనేయులు,మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, నాయకులు కె.మోహన్ నాయక్, జానియా నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మాంచి శుభాకాంక్షలు తెలిపారు.

# రంజాన్‌లో ఈతర్ సువాసనలు

**నూట ఇరువై ఆరు సంవత్సరాలుగా ఇతర్ విక్రయిస్తున్న శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ కుటుంబం**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్31):రంజాన్ మాసంలో ముస్లింలుఎక్కువగా ఈతర్ (అత్తరు)ను వినియోగిస్తుంటారు.నూట ఇరువై ఆరు సంవత్సరాలు గా ఇతర్ విక్రయిస్తున్న శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం నగరానికి సువాసనలు పంచుతోంది.రంజాన్ మాసంలో ఈతర్ ను ఇష్టపడని వారుండరు. ప్రస్తుతం ఈతర్ వినియోగంపై అన్ని వర్గాల వారు ఆసక్తి చూపిస్తున్నారు. ఇటీవల పండుగలు, పెళ్ళిళ్ల సీజన్ లో వీటి విక్రయాలు భారీగా జరుగుతున్నాయి. దీనిని బట్టి ఈతర్ ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఖనోజ్ లో ఈతర్ ఎక్కువగా తయారు అవుతుంది. ఇది ఎంతకాలం భద్రపరిస్తే అంత సువాసన వెదజల్లుతుంది. దర నిలువ ఉన్న కాలాన్ని బట్టి ఉంటుంది. నకిలీ ఈతర్ ను వాసన చూసి చెప్పేయొచ్చు. వీటిని తొలుత చేసిన కుప్పిలతో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి రవాణా చేస్తారు.ప్రస్తుతం అల్యూమినియం పాత్రలో వినియోగించే వారు.ఇప్పుడు గాజు పాత్రలు మంచివే అయినా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించే సమయంలో ధ్వంసమయ్యే అవకాశం ఉంది. అందుకనే తోలు లేదా అల్యూమినియం పాత్రల్లో ఎక్కువగా రవాణా చేస్తారు. కొందరికి ఈతర్ వాడకం తెలియడం లేదు. సమయం కాని సమయంలో ఒంటికి వస్తే ఆనారోగ్యాల బారిన పడతారు. వేసవి కాలంలో ఖస్, ఇత్రిఫిల్ సువాసనను ఇస్తూ చల్లదనాన్ని అందిస్తాయి. చలి. వర్షాకాలాల్లో సమా మాతుల్, అంబర్, హిన్, జాఫ్రాన్, మిష్, దహనుల్ ఊద్ వంటి ఈతర్లు వాడాలి. ఇవి వెచ్చదనాన్నిస్తాయి.::ఈతర్ లో అనేక రకాలున్నాయి.::వాటిలో జన్నతుల్ ఫిర్ దౌస్ , పహడిపూల్, హరా గులాబ్, అరుస, నౌషాద్,సమామాతుల్, అంబర్, హి, జాఫ్రాన్, మష్, దహనుల్ ఊద్, కచ్చికలి, మొగ్రా ముఖ్యమైనవి. కృత్రిమంగా తయారు చేసేవి ఎన్ని ఉన్నా అవి పెట్టిన మరుక్షణమే వాసన రాదు. అసలు సిసలైన ఈతర్ అంటే ఒకసారి పూసుకున్నాక రెండు, మూడు సార్లు దుస్తులు ఉతికినా దాని సువాసన తొందరగా పోదు.::నాణ్యతను బట్టి ధర::ఈతర్ ధర సువాసన, నాణ్యతను బట్టి చిన్నపాటి సీసాకు రూ యాభై నుంచి ఆపైనఉంటుంది.నాణ్యమైన ఇతర్లు రెండు వందల నుంచి ఇరువై వేలవరకు ఉంటుంది గుళజార్హౌస్ సమీపంలో హైదరాబాద్ పెర్ఫ్యూమ్మర్స్‌యజమానూలు శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం 1896లో పురం దాసజీ ఇతర్ విక్రయలు ప్రారంభించిగా ఆ తర్వాత వారి కుమారులు రంచోర్ దాస్, సురేందర్ ప్రసాద్ లు ఇతర్ విక్రయించగా ప్రస్తుతంశైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం నగరానికి సువాసనలునూట ఇరువై ఆరు సంవత్సరాలుగా ఈతర్. తయారు చేస్తూ షాపులో విక్రయిస్తుండడమే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు.నాణ్యమైన ఈతర్ తయారు చేస్తుండడంతో వీరి పేరు ప్రపంచ ఇతర్ ప్రముఖు లా జాబితాలో ఉన్నారు. హైదరాబాద్ లో వీరి వద్ద నాణ్యమైన ఇతర్ లభిస్తుందని ఆ పుస్తకంలో నమోదై ఉంది.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 31) : శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర డైరీ డెవలెప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రమేష్, నర్ముడ ఎంపీటీసీ అశోక్, బంగారం కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్ నాయక్, బషీర్, కొమురయ్య, సిహెచ్ శేఖర్ యాదవ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్, శ్రీను నాయక్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్, శ్రీను నాయక్, దేవేందర్, రాకేష్, సత్యం, సంజు, మహేష్ యాదవ్, శ్రీరాములు, నాగేష్, కిరణ్, సిద్ధు, విజయ్, రఘు, శివ యాదవ్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# అనుమానాస్పందంతో ఓ వ్యక్తి మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 31) : అనుమానాస్పదంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... కొత్తూర్ మండలం ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన అబ్దుల్ షేక్ మహ్మద్(50) బొమ్మలు అమ్ముకుంటూ జీవిస్తున్నాడు. గత ఐదేళ్ల క్రితం మహమ్మద్ భార్య చనిపోవడంతో షాద్‌నగర్ జేపీ దర్గా వద్ద భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత మూడేళ్ల నుండి మహమ్మద్ తన కుటుంబాన్ని వదిలి అదే గ్రామానికి చెందిన బీబీబేగం, రజియాబేగం, జియాగూడకు చెందిన ఖాదర్లతో కలిసి వివిధ జాతర్లలో బొమ్మలు అమ్ముకుంటూ వారితో కలిసి జీవిస్తున్నాడు. గత రెండు నెలల క్రితం మహమ్మద్ బీబీ బేగం, రజియాబేగం, ఖాదర్లతో కలిసి చేవెళ్లకు వచ్చారు. చేవెళ్లలోని సీపీఐ కాలనీలో ఇంటిని అద్దెకు తీసుకుని నివసిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో కల్లు, మద్యం సేవించి మహమ్మద్ తను అద్దెకు ఉంటున్న ఇంట్లోనే పడుకున్నాడు. రాత్రి 9:30గంటల సమయంలో అద్దెకు ఉంటున్న ఇంటి వెనుకాల మహమ్మద్ మృతదేహం ముక్కులో నుంచి రక్తస్రావం జరిగి దుప్పటితో చుట్టి ఉంది. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రైతులకు అండగా ఉంటాం

## మాజీ సీఎం కేసీఆర్



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః రైతులకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆదివారం తుంగతుర్తి నియోజక వర్గంలోని వెలుగుపల్లి గ్రామంలో రైతుల పంటలు ఎండిపోయిన పోలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలు ఏడుస్తుంటే ఢిల్లీలో రేవంత్ షికార్లు చేస్తున్నారని అన్నారు. లక్షల ఎకరాలలో పంట ఎండినా పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు. రైతులకు ఎప్పుడు అంగడా ఉంటామని భరోసా ఇచ్చారు. రైతుల ఉసురు రేవంత్ సర్కార్‌కు తగులుతుందన్నారు. ఎండిన రైతుల పంట పొలాల గురించి సర్కార్ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. రైతులు అధైర్య పడవద్దు అని అన్నారు. తమది రైతు ప్రభుత్వం అని తమ ప్రభుత్వ హయాంలో రైతులు రాజుగా బ్రతికారని కాంగ్రెస్ హయాంలో రైతులకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల పంట ఎండిపోయిన రేవంత్ సర్కార్‌కి ఏమాత్రం పట్టింపులేదన్నారు. రైతులు తమ ఎండిపోయిన పంట పొలాలను కేసీఆర్‌కు చూపించారు. ఆయన వెంట శ్రీనివాస్ గౌడ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బండ ప్రకాష్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, క్యామ మల్లేష్. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, సూర్యాపేట జెడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రోజులో లిటిల్ బడ్స్ హైస్కూల్‌లో

# సంవత్సరం అంత పండగలు



బీబీనగర్,మేజర్,న్యూస్ః సాధారణంగా మన తెలుగు సంవత్సరాది ఉగాది మొదలుకొని సంవత్సరం చివరి పండగా హోలీతో ముగింపు పలికే పండగలు.కాని అలాంటి పండుగల వాతావరణాన్ని మండలకేంద్రంలోని లిటిల్ బడ్స్ హైస్కూల్‌లో ఒక్కరోజునే విద్యార్థులు ఉగాది,శ్రీరామనవమి, రాఖీ,బోనాలు,వినాయకచవితి, బతుకమ్మ, దసరా,దీపావళి,పీర్లపండగా,కృష్ణాష్టమి,క్రిస్టమస్ సంక్రాంతి, శివరాత్రి, సమ్మక్క సారక్కల జాతరలకు ఏర్పాటు చేసి వాటి విశిష్టతలను తెలుపుతూనే ఆ పండగలతేనే నూతన ఒరవడిని ఏర్పారిచారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని పండగలను ఒకే రోజు జరుగుపుకునే విధంగా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.పండగ ముందు ఎన్నో కష్టాలు అనుభవించి పండగ రోజు అన్ని మరిచిపోయి కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటారని అలాంటి వాతావరణాన్ని మా పాఠశాల ద్వారా ఏర్పాటు చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలహెచ్ఎం కాశి విశ్వనాథ్,ఉపాధ్యాయులు ఎలుగల నరేందర్, రామూర్తి,మంజుల,శ్యామల,హే మబిందు,సుప్రజ.చంద్రకళ, నిర్మల, మానస, జ్యోష్న,లక్ష్మి,రూపా,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట బీఎస్పీ అధ్యక్షుడిగా పి.బాబురావు



కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా బీఎస్పీ అధ్యక్షుడిగా పగిడిమర్రి బాబురావును నియమిస్తూ రాష్ట్ర నాయకులు మంద ప్రభాకర్, బాలయ్యలు ఉత్తర్వులు జారీచేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు పి బాబురావు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

## ఘనంగా పదో తరగతి వీడ్కోలు సమావేశం




తిరుమలగిరి సాగర్ మేజర్ న్యూస్ః పదో తరగతి విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని గ్రేట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్. బ్రహ్మచారి అన్నారు. శనివారం 10 తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ముగియడంతో వారికి ఆదివారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 10వ తరగతి తుది ఫలితాల అనంతరం మంచి నిర్ణయం తీసుకొని ఇంటర్ కోర్స్‌లలో చేరాలని విద్యార్థులకు సూచించారు. ఎంత ఎదిగినా ఊరును, క్రమ శిక్షణ నేర్పిన గురువును మరవకూడదని అన్నారు. ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులు మంచి నడవడికతో తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రపంచ రికార్డ్ మెజీషియన్ రామకృష్ణ చేత మ్యాజిక్ నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో పాఠవాల కరస్పాండెంట్ పి. బాలకృష్ణ, ఉపాధ్యాయులు యల్ శ్రీనివాసచారి, వెంటక్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, శ్యామ్ సుందర్, బషీర్, సోని, సరిత, శోభారాణి, మంజుల, మోక్షారాణి, సాయి కుమార్, కల్పన, లక్ష్మి, జమీలా తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం అభినందనీయం



కోదాడ, మేజర్ న్యూస్ : రక్తదానం అభినంద నీయమని ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు అన్నారు. చికిత్స పొందుతున్న రోగికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో తొగర్రాయికి చెందిన చిన్నపంగు విజయ్ కుమార్ అవసరమైన రక్తం అందజేశారు. చిన్నపంగు విజయ్ కుమార్ గత 3 సంవత్సరాలుగా రక్తదానం చేస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాతంగి సురేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల ఆద్వర్యంలో

# కేసిఆర్‌కు ఘన స్వాగతం



భువనగిరి మేజర్‌న్యూస్ఃజనగాం,తుంగతూర్తి,సూర్యపేట నియోజక వర్గాలలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించుటకు ఆదివారం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ భువనగిరి మీదగా స్దానిక జగదేవ్‌పూర్ చౌరస్తాకు రాగానే భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికినారు.వీరి వెంట మాజీ మంత్రి జగదీష్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి,జడల అమరేందర్ గౌడ్,తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పనిచేయాలి

## చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్



చండూర్ మేజర్ న్యూస్ః బిజెపి గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని పట్టణంలో గత 205,206,207,209,212,214,215 బూత్ కమిటీలకు ఆదివారం పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పనిచేసి బూర నర్సయ్య గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అందేలా చేయాలని కోరారు. అనంతరం బూత్ కమిటీలకు అధ్యక్షులను నియమించారు. 205 బూత్ అధ్యక్షుడిగా పల్లెగోని చంద్రమౌళి, 206 బూత్ కమిటీ అధ్యక్షుడిగా దుస్స గణేష్, 207 బూత్ కమిటీ అధ్యక్షుడిగా ధోటి శివకుమార్, 209 బూత్ కమిటీ అధ్యక్షుడిగా కల్లెట్ల పెద్ద పాండు, 212 బూత్ కమిటీ అధ్యక్షుడిగా చెరుపల్లి కృష్ణ, 214 బూత్ కమిటీ అధ్యక్షుడిగా తరకంటి రాజు, 215 బూత్ కమిటీ అధ్యక్షుడిగా సంతప్ భూపతి రెడ్డి లను నియమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోమటి వీరేశం, రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ బోడ ఆంజనేయులు గౌడ్, తడకమల్ల శ్రీధర్, కటికం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

## కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్



శాలిగౌరారం మేజర్ న్యూస్ః భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్ధి గెలుపు ఖాయమని నాయకులు వేముల గోపినాథ్ తెలిపారు. ఆదివారం విలే కర్లతో మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో భువనగిరి, ఆలేరు, మునుగోడు, తుంగతుర్తి, నకిరేకల్, ఇబ్రహింపట్నం, జనగాం, నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త కష్టపడి లక్ష మెజార్టీతో గెలుపు సాధిస్తామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దేశ వ్యాప్తంగా ప్రజలు మార్పు రావాలి అని కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పార్లమెంట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మేళ్లచెరువు ఎంపీపీ



మేళ్లచెరువు మేజర్ న్యూస్ ః నల్లగొండ జిల్లా పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మేళ్లచెరువు ఎంపీపీ కోట్టే పద్మ సైదేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు నందిగామ కరుణాకర్, హుజూర్‌నగర్ నియోజకవర్గం, మేళ్లచెరువు మండలం ఎస్సీ సెల్ నాయకులు పత్తిపాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.